విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 16 మార్చి, 2025 | 4 పేజీలు

కనియంపాడు గ్రామంలోని అగ్రిగోల్డ్ భూములను పరిశీలించిన కాకాని, మేకపాటి

విశాలాంధ్ర-వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం కనియంపాడులో గల అగ్రిగోల్డ్ జామాయిల్ భూములను పరిశీలించిన రాష్ట్ర మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఉదయగిరి వైసీపీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ భూముల్లోని జామాయిల్ కలపను అక్రమంగా రవాణా చేసి కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు దోచుకున్నారని ఆయన అన్నారు. పేద ప్రజలు అగ్రిగోల్డ్ సంస్థ పై నమ్మకంతో పెట్టుబడులు పెడితే అది అక్రమార్కులకు వరంగా మారిందని వారన్నారు. ఇంతటి భారీ స్థాయిలో స్కాం జరుగుతున్న రెవిన్యూ అధికారులు పోలీసు అధికారులు స్పందించకపోవడం శోచనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు మండల వైసీపీ నాయకులు అలీ అహ్మద్, మండలపు తిరుపతి నాయుడు, మాగుంటి సిద్దయ్య, ముల్లంగి శ్రీనివాసులు స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలందరి సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాధ్యం

- జిల్లా కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని తడికల బజార్ సెంటరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడో శనివారం ఒక్కొక్క లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహించినట్లు కలెక్టరు చెప్పారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలందరూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సులభంగా ఉంటుందని ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వాడుతున్నారని, ఇది ఆరోగ్యానికి, పర్యావరణానికి పెద్దప్రమాదంగా మారుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో సుమారు 10వేల ఇంకుడు గుంతలు నిర్మించినట్లు చెప్పారు. జిల్లాలో రోడ్ల నిర్మాణంలో కూడా ప్రయోగత్మకంగా ప్లాస్టిక్ వినియోగించ నున్నట్లు చెప్పారు. జిల్లాలోని 25 లక్షల మంది స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు కృషిచేస్తేనే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరు లక్ష్యం నెరవేరుతుం దన్నారు. అన్నివార్డుల్లో 50నుంచి 100మంది ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కేవలం ప్రతినెల మూడోశనివారమే కాకుండా ప్రతిరోజూ కూడా పరిశుభ్రత పాటిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని క్రమక్రమంగా నిషేధిస్తే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నూరు శాతం విజయవంతం అవుతుందన్నారు. ఈ దిశగా ప్రజలందరూ ముందడుగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్లాస్టిక్ వాడకం..క్యాన్సర్‌కు కారణం : కమిషనర్ సూర్యతేజ

ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి కూడా అత్యంత హానికరమని, ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్‌కు కారణమని మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ అన్నారు. నగరంలోని 54 డివిజన్లలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసులు భూమిలో కరగవని, వీటిని కాల్చితే ఆ గాలి పీలిస్తే క్యాన్సర్ ప్రబలుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నయంగా బయోడిగ్రేడ్ కవర్లు, జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. వేడివేడి ద్రవాలను పాలిథిన్ కవర్లలో తీసుకెళ్లడం వలన ప్లాస్టిక్ అణువులు శరీరంలోకి ప్రవేశిస్తాయని, ఇది అత్యంత ప్రమాదకర క్యాన్సర్‌కు కారణంగా కమిషనర్ చెప్పారు. భూమిలో ప్లాస్టిక్ పదార్థాలు కరగకుండా అలాగే వుండి మొక్కలకు కూడా ప్రమాదకరమని, మొక్కల్లో ప్లాస్టిక్ పదార్థాలు కలిసి మనం తినే కూరగాయలు కూడా హానికరంగా మారతాయన్నారు. నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలందరూ తమవంతు సహకారం అందించి ప్లాస్టిక్‌రహితనగరంగా నెల్లూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలందరికీ క్లాత్ బ్యాగులను కలెక్టర్, కమిషనర్ పంపిణీ చేశారు. స్టోన్‌హౌస్ పేట ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు, దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను కలెక్టర్, కమిషనర్ వివరించారు. ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.తొలుత ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలను వివరిస్తూ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులపై దోర్నాల హరిబాబు, శంకర్ స్కిట్ ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కామాక్షి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

టీడిపి ఎంఎల్సి బీద రవిచంద్ర

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: శాసనమండలిలో రెండోసారి చోటు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి ఋణపడి ఉంటా అని బీద రవిచంద్ర అన్నారు. శనివారం నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్న మూడు ఎంమ్మెల్సీ స్థానాలు బీసీ, ఎస్సీలకు కేటాయించడం ద్వారా తెలుగుదేశం పార్టీ తాను బలహీన వర్గాల పక్షపాతి అని మరోమారు రుజువు చేసుకుంది. జిల్లా సమస్యలను శాసనమండలి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడంతో పాటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. ఎమ్మెల్సీ ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రులకు, పార్లమెంటు, శాసనసభ్యులకు, ఛైర్మన్ లకు, జిల్లా నేతలకు కృతజ్ఞతలు. నన్ను అక్కున చేర్చుకున్న ఉమ్మడి జిల్లా టిడిపి కుటుంబ సభ్యులకు పేరు పేరున ధన్యవాదాలు. శాసనసభ్యుల కోటాలో శాసనమండలి సభ్యులుగా రెండోసారి నియమితులైన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శనివారం నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కు విచ్చేయడం తో జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై బీద కు ఘనంగా స్వాగతం పలికారు. క్రేన్ సాయంతో భారీ గజమాలను తెచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూగ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బలహీన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీయే. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధికి, వారి సంక్షేమానికి పూర్తి స్థాయి తోడ్పాటును అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది. పార్లమెంటు, అసెంబ్లీ స్పీకర్లుగా, టిడిపి తొలి ప్రభుత్వంలో ఆర్థిక శాఖా మంత్రిగా ఎస్సీ లకుఅవకాశంకల్పించింది తెలుగుదేశం పార్టీ.ఎస్సీ కమీషన్, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు పదోన్నతులలో ఎస్సీలకు రిజర్వేషన్లు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ది. వైసీపీ ప్రభుత్వ పాలన లో బీసీలు నిర్లక్ష్యానికి గురి అయ్యారు. ఈ సమావేశంలో టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి.శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, తాళ్ళపాక అనురాధ, కోటంరెడ్డి. గిరిధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రవణయ్య, మామిడాల మధు, ధర్మవరపు సుబ్బారావు, కొండూరు పాల్ శెట్టి, తెలుగుయువత అధ్యక్షుడు కాకర్ల. తిరుమల నాయుడు, తెలుగుమహిళా అధ్యక్షురాలు పనబాక భూ లక్ష్మి, టీఎన్ఎస్ఎఫ్ షేక్ అమ్రుల్లా, అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వచ్ఛత వైపు పయనించాలి

- వి.సి విక్రమసింహపురి యూనివర్సిటీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: యువత స్వచ్ఛత వైపు పయనిస్తూ పదిమందికి అవగాహన కల్పించాలని విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ అల్లం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, కేంద్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో విఆర్‌సి నుంచి స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, మునిసిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవిక్రమసింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కంటే స్వచ్ఛత ముఖ్యమని జాతిపిత గాంధీజీ సూక్తిని ఈ సందర్భంగా గుర్తుచేశారు.దీనిని బట్టి స్వచ్ఛత గొప్పతనం తెలుస్తుందన్నారు. యువత అందరూ ఆరోగ్య భారత్, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. మన పరిసరాలు పరిశుభ్రంగా వుంటే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఆలోచనలు మంచిగా వుంటాయని ఉద్బోదించారు. యువత స్వచ్ఛత వైపు పయనిస్తూ పదిమందికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సిద్ధించి 2047కు భారతదేశానికి వంద సంవత్సరాలు పూర్తవుతుందని, భారతదేశంలో 150 కోట్ల మంది జనాభా ఉన్నారని, ఇందులో 40 నుండి 50 కోట్ల మంది యువత ఉన్నారని, ఈ మానవ వనరులు మన దేశ సంపదని, ఈ వనరులను జాగ్రత్తగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ సమాజంలో సేవాకార్యక్రమాలు చేపట్టడం, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకే లభిస్తుందని, ఇది గొప్ప మధురానుభూతినిస్తుందని కలెక్టర్ చెప్పారు. కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పలు సంస్థలు కలిసిపనిచేసినప్పుడే స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు. నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విక్రమసింహపురి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున చేపట్టడం చాలా మంచి పరిణామన్నారు. ఎన్ఎస్ఎస్‌లో భాగస్వామ్యమై సమాజహితం కోసం కార్యక్రమాలు చేపట్టడం ఒక మంచి అనుభూతిగా కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ సిహెచ్ విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్లం ఉదయభాస్కర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ కో ఆర్డినేటర్ మహేందర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం శాశ్విత అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం, గం.10.30.కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం గం.5.30. లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణలతో మంగళవా యిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షనలో నిర్వహించడం జరిగింది. శాశ్వత నిత్యాన్న దాన పథకమునకు హైదరాబాద్ వాస్తవ్యులు ఉప్పలపాటి. నేహన్ని రూ.1.5 లక్షలు శ్రీవారి నిత్యాన్న దానమునకు అందజేశారు మరియు దేవస్థాన పరిసర ప్రాంతములలో వేసవి కాలములో చలువ పందిళ్ళు వేయుటకు గాను మార్చి 15న తుమ్మల. జనార్ధన్ రెడ్డి షీల్డ్ టెండర్ నందు తక్కువ కోడ్ చేసి పాటదక్కించుకున్నారని అదే విధముగా కమిషనరు దేవాదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి ఆదేశాలు మేరకు మార్చి 15 మూడవ శనివారము సందర్భంగా శ్రీపెనుశిల లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానము, పెంచల కోన క్షేత్రంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడమైనది. తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించడమైనదని పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలియజేశారు.

డ్వాక్రా మహిళలకు బ్యాంకు రుణాలపై అవగాహన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: నెల్లూరు జిల్లా కందుకూరు ఎస్బిఐ రీజ నల్ ఆఫీస్ ఆధ్వర్యంలో కందుకూరు స్వర్ణ ప్యాలస్ ఫంక్షన్ హాల్ నందు డ్వాక్రా సంఘాల మహిళలకు డ్వాక్రా రుణాలపై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణ కుమార్ పాల్గొని డ్వాక్రా మహిళలకు 20 కోట్ల చెక్కుఅందించడం జరిగినది. ఈ స్కీములు స్వయం సిద్ధ, పిఎం ఈజిపి, స్టాండ్ స్టాండ్ ఆఫ్ ఇండియా మొదలగు పథకాల మీద అవగాహన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి ప్రభు రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ చీఫ్ మేనేజర్ రామకృష్ణ మెప్మా సిఎంఎం సంపత్ ఇతర బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం



విశాలాంధ్ర-కందుకూరు రూరల్: నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోని వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యతోపాటు చట్టప రమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు కందుకూర్ కోర్టు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పోకూరి కోటయ్య మాట్లాడుతూ విద్యార్థులకు లైంగిక నేరాల నిరోధక చట్టం ఫోక్సో లోని విషయాలను తెలియజేస్తూ బాలలపై జరుగుచున్న నేరాలు గురించి తెలియజేశారు బాలలపై జరుగుచున్న లైంగిక నేరాల పట్ల విద్యార్థుల జాగ్రత్త కలిగి ఉండాలన్నారు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి సంపత్ కుమార్ మాట్లాడుతూ సమాజానికి అసాంఘిక శక్తుల పట్ల నేర ప్రవర్తన కలిగిన వారిపట్ల అప్రమత్తంగా మెలగాలని సూచించారు న్యాయవాది వెంకటేశ్వర్లు విద్యార్థులు క్రమశిక్షణ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు, లెక్చరర్ వాసు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కామదేను పునరుత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర-కొండాపురం: దక్షిణ భారత దేశంలో జాతీయ కామదేను పునరుత్పత్తి కేంద్రంగా వెలుగొందుతున్న జాతీయ కామధేను ప్రాజెక్టును అభివృద్ధి చేస్తానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం కొండాపురం మండలం చింతల దేవి గ్రామంలో ఉన్న జాతీయ కామధేను పునరుత్పత్తి కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. కేంద్రంలోని అన్ని ప్రాంతాలకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. ఒంగోలు జాతి గిత్తలు, ఆవులు, జీవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పునరుత్పత్తి కేంద్రం లోపలికి వెళ్లి ల్యాబ్ ను పరిశీలించారు. ప్రాజెక్ట్ అభివృద్ధికి కావలసిన అవసరాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా త్రాగునీటి కొరత ఉందని తెలియజేయగా 15 లక్షల రూపాయలతో ఉప్పుటేరు నుండి పైపులు ద్వారా నీటిని అందించే విధంగా ప్రతిపాదనలో సిద్ధం చేసి, ఇవ్వాలని తెలిపారు. కామదేను ప్రాజెక్టు ను పశు వైద్య శాఖ శిక్షణ కేంద్రంగా కూడా ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో మాట్లాడానని తెలిపారు. అవసరమైతే అభివృద్ధి కోసం అసెంబ్లీలో గళం ఎత్తి అభివృద్ధి కోసం శ్రమిస్తానని తెలిపారు. దక్షిణ భారతదేశంలో రెండవదిగా వెలుగొంటుతున్న ఈ కామదేను ప్రాజెక్ట్ ఉదయగిరి ప్రాంతానికి మణిహారం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సతీమణి కాకర్ల ప్రవీణ పశువర్ధక శాఖ జేడీలు దేవరాజ్, రామన్ వెంకటేశ్వర్లు మండల నాయకులు దామా మహేష్, మండల ఉపాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తెలుగు యువత అధ్యక్షుడు దాసరి అశోక్ యారవ కృష్ణయ్య అల్లిక మధు చంద్రబాబు కూటమి నేతలు తదితరులు ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కావలి: ఇటీవల కావలి పట్టణం, రైల్వే స్టేషన్ సమీపంలో కాపురం ఉంటున్న నిరుపేద మహిళ కోటేశ్వరి ఇళ్లు అగ్ని ప్రమాదం కారణంగా పూర్తిగా కాలిపోయింది. వవీరి కుటుంబాన్ని ఆదుకునేందుకు సంయుక్త సేవా సంస్థ ద్వారా దాతలు ఎం వి ఎన్ ప్రసాద రావు, ఎం అజిత్ బాబు, వాకాటి మహేంద్ర -శ్రీదేవి దంపతులు, దుర్గా భవాని, తన్నీరు రవి కుమార్, నేలపాటి వెంకట రమేష్ సి హెచ్ వెంకటేష్, మహమ్మద్ దిలీప్ సాదిక్, నోటి ప్రసాద్ రెడ్డి, బి.సైలజ, డి.యశ్వంత్, మరియు గుప్త దాత సహకారంతో రూ.12,500 ఈ రోజు కోటేశ్వరి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ కోటేశ్వరి ఇంటి పరిస్థితి గురించి తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన తమ యొక్క సంస్థ సభ్యులకు, దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముత్తుకూరు గురు కులం బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం కార్యాలయాలతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా నిర్వహించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే శనివారం బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుజాత సహకారంతో విద్యార్థులు కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడమే కాకుండా ముత్తుకూరులో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

తాహసిల్దార్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-మనుబోలు: చెత్తరహిత స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వంచే పట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర శనివారం మనుబోలు తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో తాహసిల్దార్ సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామాలలోఎక్కడ పడితేఅక్కడ చెత్తవెయ్యకుండా ఇండ్ల వద్దకు వస్తున్న పంచాయతీ సిబ్బందికి అందజేయాలన్నారు. ప్రతినెల మూడవ శనివారం ప్రతిగ్రామ పంచాయతీలో చెత్తరహిత స్వర్ణాంధ్రప్రదేశ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రజలందరూ సింగిల్యూజ్ ప్లాస్టిక్ వినియోగించాలని, అవి భూమిలో కరగావని, క్యాన్సర్ వ్యాధి కారకాలని, వాటి నిషేధించి గుడ్డ సంచులు వాడకం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేరు శ్రీనివాసులు, వీఆర్వోలు: నాగార్జున రెడ్డి, వెంకయ్య, నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది సచివాలయ సర్వేలు శివ, వంశి, వీఆర్ఏలు రమేష్, తిరుపాలు, అటెండర్ పద్మమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో భూ అక్రమణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సైదాపురం మండలం, ఊటుకూరు గ్రామంలో ఎం/ఎస్ వెంకట కృష్ణ మైనింగ్ కంపెనీ లీజు రద్దయిన భూములను దళితులు, పేదలతో కలసి భూ అక్రమణ చేసి ఎర్ర జెండాను పాటి చెట్టు పుట్టాను తొలగించి చదును చేశారు.. ఆ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.పి పోలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న పేదలకు ఒక్క ఎకరము భూమిని పంచకుండా ప్రభుత్వ భూములను పరిశ్రమల పేరుతో వేల ఎకరాలను బడా కార్పోరేట్ శక్తులకు అప్పగించడం దారుణమన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమమును చేపట్టి భూమిలేని నిరుపేదలకు భూమిని పంపిణీ చేయాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఊటుకూరు గ్రామములో ఎం/ఎస్ వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీకి గ్రామ సర్వే నెం. 20,25-1,359 తురిమెర్ల గ్రామ సర్వే నెం. 460,461 లలో 178. ట్లు భూమిని ప్రభుత్వం మైనింగ్ లీజుకు మంజూరు చేసియున్నారు. సదరు మైనింగ్ లీజు గడువు ఆగష్టు 2023 నాటికి ముగిసినది అన్నారు. సదరు సర్వే నెంబర్ 359/2లొ 50 ఎకరాలలో భూమిలో దళితులు భూమిని ఆక్రమించి చెట్టు పుట్ట తొలగించే క్రమములో మైనింగ్ మాఫియా పోలీసు ద్వారా నిలిపే ప్రయత్నం చేసి దళితులను భూమిలోనికి వెళ్ళనివ్వకుండా భయభ్రాంతులకు గురి చేసిన దళితులు వారిని లెక్కచెయ్యకుండా భూ అక్రమణ మాత్రం కొనసాగించారు. తక్షణమే తహశీల్దారు వారు స్పందించి మైనింగు లీజు రద్దైన భూములను పరిశీలించి దళితులకు వ్యవసాయం చేసుకొనుటకు అవకాశం కల్పించి వారికి యాజమాన్య హక్కు కల్పించాలని అయన కోరారు. అలగే ఊటుకూరు గ్రామంలో భూస్వాముల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను ఆక్రమణలనుండి తొలగించి భూమి లేని నిరుపేదలకు భూమిని పంచి పట్టాలు ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. అలాగే పేదలు సాగుచేస్తున్న ప్రభుత్వ భూములకు భూపంపిణీ కార్యక్రంలో పట్టాలు మంజూరు చేయాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య, ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు కె.రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బిమమత, పి.అనూష, ఎ.నాగమణి నాయకులు పి.పెంచలయ్య, పి.కోటయ్య, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర-కలువాయి: ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలువాయి మండలం కుల్లూరు గ్రామ పంచాయతీ నందు ఇంటింటికి వెళ్లి వ్యర్థాలను సేకరించడం, ప్లాస్టిక్ వాడకూడదు, క్లాత్ సంచులు వాడాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి తడి చెత్త పొడి చెత్త క్లాప్ మిత్రలకు వేరుగా ఇవ్వాలని అవగాహన కల్పించడం, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ పాఠశాలలోని విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత పై చేతులు ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న విషయమై అవగాహన కల్పించడం జరిగినది. తరువాత గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. చెత్త నుండి సంపద కేంద్రం సందర్శించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసిన విధానాన్ని సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి జీవి రమేష్ బాబు మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ ఎంసిఓ జి వినయ్ కుమార్ గ్రామ సర్పంచ్ యకసిరి అంకయ్య ఉప సర్పంచ్ పొంకు శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు క్లాప్ మిత్రాలు గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎస్ఎంఎం బ్రాంచ్, బ్యాంక్ స్ట్రీట్, కోటి, హైదరాబాద్, హైదరాబాద్ జిల్లా.,
పిన్: 500017, మొబైల్: 8056040202, 9321634087,
ఇ-మెయిల్: dgmhyde5133@centralbank.co.in , samhyde5133@centralbank.co.in

20.03.2025న షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం వాయిదా నోటీసు

(సర్ఫేసి చట్టం, 2002 కింద ఎం/ఎస్. శ్రీ లక్ష్మి గోవర్ధన రైస్ ఇండస్ట్రీస్ ఖాతాలో స్థిర తనఖా ఆస్తి అమ్మకం కొరకు)

ఎం/ఎస్. శ్రీ లక్ష్మి గోవర్ధన రైస్ ఇండస్ట్రీ మరియు శ్రీమతి కె.సునీత మరియు వై.ప్రమీల (ఐటెమ్ నం:2) పేరుతో (i) నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, నాగమాంబపురం పంచాయతీ మరియు (ii)ప్లాట్ నం:2 డి.నం:1/606, హనుమాన్ జంక్షన్ కుసుమ హరిజనవాడ, నెల్లూరులో క్యాప్షన్ చేయబడిన ఖాతా యొక్క సెక్యూర్డ్ ఆస్తులు అనగా ఎం/ఎస్. శ్రీ లక్ష్మి గోవర్ధన రైస్ ఇండస్ట్రీస్ ఆఫ్ ఈక్విటబుల్ తనఖా ఆస్తుల అమ్మకం కోసం సర్ఫేశీ చట్టం 2002 కింద 01.03.2025 నాటి ఇ-వేలం అమ్మకం నోటీసు సౌత్ ఇండియా టైమ్స్ (ఇంగ్లీష్) మరియు విశాలాంధ్ర (తెలుగు) వార్తా పత్రికలలో 01.03.2025న ప్రచురించడమైనది. ఈ వేలం విక్రయ నోటీసు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ (https://centralbankofindia.co.in) అలాగే ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ Ebkray (https://ebkray.in) నందు అప్‌లోడ్ చేయడమైనది.

పైన పేర్కొన్న వార్తాపత్రికలలో ప్రచురించిన ప్రకారం తేదీ: 20.03.2025న షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం అనివార్య పరిస్థితుల కారణంగా తదుపరి నోటీసు ఇచ్చే వరకు వాయిదా వేయబడిందని ప్రత్యేకించి బిడ్డర్లకు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీచేయడమైనది. ఇ-వేలం విక్రయం యొక్క కొత్త తేదీ నిర్ణయించిన తర్వాత ప్రచురించబడుతుందని గమనించగలరు. 21.02.2025న జారీ చేయబడిన ఇ-వేలం అమ్మకపు నోటీసులో ఉన్న అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు యథాతథంగా ఉంటాయి.

తేదీ : 15/03/2025,
ప్రదేశం : హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎస్ఎంఎం బ్రాంచ్, హైదరాబాద్.

అగ్రిగోల్డ్ యాజమాన్యంపై సిఎం చంద్రబాబుకు ప్రేమ ఎక్కువ

- మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: వరికుంటపాడు మండలం, కనియంపాడులో అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ అక్రమ నరికివేతను పరిశీలించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంఎల్‌సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరుగ మురళీధర్ తదితరులు అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగావారు మీడియాతో మాట్లాడుతూ అగ్రిగోల్డ్ యాజమాన్యంపై సిఎంచంద్రబాబుకి మొదటి నుండి అమితమైన ప్రేమప్రభుత్వ ఆధీనంలో పోలీసు, రెవెన్యూ పరిధిలోని సంపదకే రక్షణ లేకపోతే స్పందించే నాథుడే కరువయ్యాడు అంటే కూటమి విధ్వంస పాలనకి వేరొక ఉదాహరణ చెప్పనక్కరలేదు. దోపిడీని అరికట్టకుండా పరిశీలనకు వస్తున్న మమ్మల్ని నిలువరించాలని అధికారులు చూడడం కూటమి ప్రభుత్వం అధికార వ్యవస్థ పనిచేస్తుంది అనేందుకు నిదర్శనం. ప్రభుత్వ ఆస్తులు కాపడకపోగా అసెంబ్లీ లో నిత్యం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీ తిడుతూ కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వంసాక్షాత్తు పబ్లిక్ మీటింగ్ లోని వైసిపి నాయకులకి పనిచేస్తే పాముకి పాలు పోయడమేఅని ముఖ్యమంత్రి హొదాలో ఉన్న చంద్రబాబు అనడం వారి చేతగాని తనానికి నిదర్శనం. నెల్లూరు జిల్లాలో ఇది భారీ స్కాం ఇంత జరిగినా ఎవరూ నోరు మెదపక పోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. దీనిపై సమగ్ర విచారణ జరిపి స్కాం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. కూటమి తీరుతో అధికారులు ఉత్సవ విగ్రహాలుగా మారితే రానున్న కాలం లో అన్నింటికీ భాధ్యత వహించాల్సి వస్తుంది అని వారు అధికారులను హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ ఆస్తులను రక్షించాలని అదేవిధంగా అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణ న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం.భాస్కర్ రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల మరియు తమ ఇంటి పరిసరాలలో చెత్త చెదారాన్ని వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా జరిగే ఈ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులకు బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ దారా మల్లిఖార్జున్ ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, సోమేశ్వర రావు సి ఆర్ యం టి బుజ్జమ్మ శానిటరీ ఆఫీసర్ రబ్బానీ యస్‌యంసి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

విశాలాంధ్ర-వరికుంటపాడు: ప్లాస్టిక్ వినియోగం పై జరుగు నష్టాలను మండల కేంద్రం లోని స్థానికులకు వివరించిన వరికుంటపాడు మండల ప్రభుత్వ అధికారులు ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్ తరాలు అంధకారంగా మారుతాయి అని వారు హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో సంచులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి నాగూర్ వలి, పలువురు ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

బోగోలులో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర గ్రామసభ

విశాలాంధ్ర-బిట్రగుంట: చెత్త రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర గ్రామ సభ శనివారం బోగోలు మేజర్ పంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యకుండా ఇండ్ల వద్దకు వస్తున్న పంచాయతీ సిబ్బందికి అందజేయాలన్నారు. ప్రతినెల మూడవ శనివారం ప్రతి గ్రామ పంచాయతీలో చెత్తరహిత స్వర్ణాంధ్రప్రదేశ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలందరూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, అవి భూమిలో కరగవని, క్యాన్సర్ వ్యాధికారకాలని, వాటిని నిషేధించి గుడ్డ సంచులవాడకం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పై కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్ సచివాలయ, ఆరోగ్య, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి పూజ

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రంలోని బులగాకుల వెంకట నర్సారెడ్డి జడ్పీహెచ్‌ఎస్ కలువాయి పాఠశాలలో, సరస్వతి పూజ హెచ్‌ఎం, ఎస్డి అబ్బాస్ అలీ మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమం మరియు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి లాగానే ఈ ఏడాది కూడా సరస్వతి పూజా కార్యక్రమం, వార్షికోత్సవ సాంస్కృతి కార్యక్రమాలను ఉపాధ్యా యులు ఘనంగా నిర్వహించారు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ సరస్వతి దేవి కృప వల్ల,విద్యార్థులందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించి పాఠశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని విద్యార్థులకు తెలియజేశారు, పరీక్షలు ఏ విధంగా రాయాలో సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం పాఠశాల సోషల్ అసిస్టెంట్ యు.లక్ష్మీనారాయణ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు రాజా సొంత నిధులతో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కూల్ హెచ్‌ఎం, చేతులమీదుగా అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చల్లా మల్లికార్జున్ రెడ్డి, పెంచల పుల్లయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం: సర్పంచ్ ఓబులు కొండయ్య

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అమ్మపాలెం సర్పంచ్ చెన్నెబోయిన ఓబులుకొండయ్య అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వలేటివారిపాలెం మండలంలోని అమ్మపాలెం అంగన్వాడీ సెంటర్ లో సీడీపీఓ శర్మి ష్ట సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమ్మపాలెం అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఓబులు కొండయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎటువంటి రోగాలు దరి చేరవని తెలిపారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని మానివేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి బదులుగా గుడ్డ సంచులు మన వంట గదులలో ఆహార పాత్రలు మట్టి, స్టీల్ లేక రాగి పదార్థాలతో తయారు అయినటువంటివి వాడాలని అన్నారు. ఇలాంటి జాగ్రత్తలతో మన భవిష్యత్తుతో పాటు బావితరాల భవిష్యత్తును కూడా కాపాడాలని అన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కొరకు ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటడం, హ్యాండ్ వాష్ గురించి అవగాహన కల్పించడం, డస్ట్ బిన్ వాడకం గురించి, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని తల్లులకి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓబులు కొండయ్య,పంచాయతీ కార్యదర్శి రవికుమార్,పాఠశాల హెచ్ ఎం వెంకట రత్నం, అంగన్వాడీ కార్యకర్తలు పి.సంపూర్ణ, కె అనురాధ, కె చేంచులక్ష్మి, బి వరలక్ష్మి, ఆయా వై.కొండమ్మ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ కవర్లను వాడొద్దు

విశాలాంధ్ర-మనుబోలు: ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని గుడ్డ సంచులను వినియోగించాలంటూ స్థానిక ఎంపీడీవో వనజాక్షి దుకాణాల వద్దకు వెళ్లి దుకాణ యజమానులకు అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ కంచి పద్మమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామంలో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లను వాడకాన్ని నివారించాలని గుడ్డ సంచలన వినియోగించుకునేలా కస్టమర్లకు అవగాహన కల్పించాలని దుకాణ యజమానులకు సూచించారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే జరిమానాలను విధించడం జరుగుతుందన్నారు. ముందుగా హెచ్చరిక ఇస్తున్నామని త్వరలో జరిమానాలు కూడా విధిస్తామని దుకాణ యజమానులను హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు దుకాణ యజమానులు మాట్లాడుతూ తాము ఇదివరకే ప్లాస్టిక్ కావాలని నివారించడం చేశామని, కానీ కవర్లు ఇవ్వకుంటే కస్టమర్లు రావడం లేదంటూ ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. కొద్దిమంది ప్లాస్టిక్ కవర్ల పరిశ్రమలను మూసివేస్తే ఇటువంటి సమస్య రాదు కదా అంటూ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వారి వెంట ఈఓపిఆర్డీ నారాయణ, కార్యదర్శి గరుడయ్య, పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్ ఏలూరు భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్ గందోత్సవం



విశాలాంధ్ర-ఏఎస్ పేట: ఎస్ పేట కలిసి ఉన్న హజరత్ మీర్జా మహమ్మద్ హుస్సేన్ బె స్తాన్ బాబా 57వ గ్రంథం మహొత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంధ మహొత్సవములు ముస్తార్ బాబా మందిరం నుండి దర్గా సర్జిత అబ్బాస్ అలీ బేగ్ మేనేజ్మెంట్ ఎండి రహమత్ అలీలు సుగంధ ద్రవ్యాలు అత్తరు పన్నీరుతో కలిపిన దండ కలసివును తలపై ఉంచుకొని బ్యాండ్ మేళాతో ఖకీరు జాగోరులతో భక్తి కీర్తనలతో బాణాసంచా కాలుస్తూ స్తూ ఊరేగింపుగా బయలుదేరి ముందుగా స్థానిక పెద్ద దర్గా హజరత్ కాజా నాయబ్ రసూల్ దర్గాలో గంధం ఎక్కింది అనంతరం మరో ప్రముఖ తగ్గ ప్రకృతి బాబా దర్గాలో గంధం ఎక్కించాలి అక్కడి నుండి ముస్తాబాద్ గంధవులు చేర్చి హజరత్ వారి సమాధికి గంధ లేపనం చేసి ప్రత్యేక సలాములు పడి దువా చేశారు అనంతరం భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు గంధ మహొత్సవానికి గ్రామస్తులు ముస్తాన్ బాబా భక్తులు భారీగా హాజరయ్యారు గంధ మహొత్సవం సందర్భంగా గ్రామములో రావి చెట్టు దగ్గర కావాలి పాట కచేరి నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాని సజ్జాద్,నషీన్ హాఫీషు ఇబ్రహీం వస్తాద్ బావ కుమారుడు హబీబుల్లా బ్రేక్ అబ్దుల్లా బ్రేక్ ఎండి జమీర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు గంధ మహొత్సవం సందర్భంగా స్థానిక ఎస్సై ఏ సైదులు ఆదేశాల మేరకు ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో నగర ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం అయ్యారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా స్థానిక 49వ డివిజన్ టిడిపి నాయకులు వందవాసి రంగా, మేకల కార్తీక్ (కన్నా) ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత విద్యార్థులతో అవగాహన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందవాసి రంగా మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం పై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన అవసరమని, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు గుర్తించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా, నారా శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నగర క్రీడోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: ఏబీవీపీ నెల్లూరు నగర శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ పేరుతో నగర క్రీడోత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ముఖ్యఅతిథిగా నెల్లూరు నగర డిఎస్పి సింధు ప్రియా పాల్గొని ప్రారంభించారు. ఏపీ ఎక్స్ షాప్ డైరెక్టర్ రవీంద్ర బాబు, జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ యతిరాజు, ఎబివిపి నెల్లూరు జిల్లా ప్రముఖులు గంగాధర్ ద్వీప ప్రజ్వలన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎస్పీ సింధు ప్రియా మాట్లాడుతూ ఎబివిపి విద్యార్థుల్లో చైతన్యం నింపి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి రావాలని, ఏబీవీపీ ఇలాంటి నగర క్రీడోత్సవాలు నిర్వహించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకి బానిసవ్వకుండా ఇలాంటి నగర క్రీడోత్సవాల్లో పాల్గొంటుండాలని కోరారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీ ఎక్స్ సాప్ డైరెక్టర్ రవీంద్ర బాబు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ యతిరాజు, ఏబీవీపీ నెల్లూరు విభాగ్ కన్వీనర్ రాజశేఖర్, నెల్లూరు జిల్లా కన్వీనర్ రాహుల్, నెల్లూరు నగర్ కార్యదర్శి సమీర్, సుమన్, వినోద్, నవీన్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర చంద్రబాబు లక్ష్యం

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ప్రపంచాన్ని ప్లాస్టిక్ మహమ్మారి కమ్మేస్తుందని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు పిలుపునిచ్చిన స్వచ్ఛంద్రా కార్యక్రమాన్ని నుడా కార్యాలయంలో నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అయన అన్నారు. ప్రతి నెల మూడో శనివారం ఒక్కో కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన నిర్వహిస్తున్నామని అయన అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఆరోగ్యానికి పర్యావరణానికి ప్రమాదకరమన్నారు. ప్లాస్టిక్ వాడటం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. సమాజాన్ని కూడా ఇల్లు లాగే భావించి పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. అందులో భాగంగానే నుడా తరుపున ఐ లవ్ నెల్లూరు అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళుతున్నామని ఆయన స్పష్టం చేశారు.. ప్రాంతాన్ని ప్రేమించే వారే సమాజాన్ని శుభ్రంగా ఉంచుకుంటారని కోటంరెడ్డి అన్నారు. నుడా తరుపున గతంలో ఎన్నో నూతన ప్రయోగాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా నిర్వహించినట్లు అయన తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర చంద్రబాబు లక్ష్యమని, ఆయన కలలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోటంరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు,నుడా సెక్రెటరీ పెంచల రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ మనోహర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ డేనియల్ అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రసన్నుడుకి గరుడ సేవ

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు జిల్లా కావలి పట్టణం కచ్చురమిట్టలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి గరుడ సేవ ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని ప్రముఖ ఆర్యవైశ్య నేత, టీడీపీ నాయకులు తిరివిధి ప్రసాద్, తిరివీధి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో స్వామివారిని పురవీధుల్లో బాణాసంచా పేలిస్తూ విద్యుత్ కాంతుల మధ్య ఊరేగించారు. వాసవి లెజండ్స్ మహిళలు కోలాటం వేస్తూ డీజే డాన్సులతో గరుడసేవ ఉత్సవం ఘనంగా నిర్వహిం చారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో విచ్చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా పరిషత్‌లో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-నెల్లూరు (జిల్లాపరిషత్): ప్రభుత్వం ఆదేశం ప్రకారం ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10:30 గంటలకు చైల్డ్ పర్సన్ అరుణమ్మ జడ్పీ సీఈఓ విద్యారమ డిప్యూటీ సీఈవో జై మోహన్ రావు ఆధ్వర్యంలో ఈ స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారిద్దాం తిరిగి వినియోగించగల వస్తువులను ప్రోత్సహిద్దాం అనే నినాదాన్ని జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్ అరుణమ్మ సీఈవో విద్యారమ వివరించారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల పెంచలయ్య మీ కొండయ్య ఎన్వి సుబ్రహ్మణ్యం సిహెచ్ ఉమాశంకర్ ఎన్వీ రవికుమార్ ఏకే ముజీబ్ బి రమేష్ బాబు కే భీమ్ రెడ్డి జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నెల్లూరు (కలెక్టరేట్): ఎమ్మెల్సీ గా ఎన్నికై మొదటిసారి నెల్లూరుకి విచ్చేసిన బీదా రవిచంద్ర యాదవ్‌ను న్యాయవాది బహుజన ప్రజా సంఘం అధ్యక్షులు వెంకట రమణయ్య శనివారం ఆయనకు ఆత్మీయ శుభాకాంక్షలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడు ముందు ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శీను తదితరులు పాల్గొన్నారు.

చింతా రెడ్డిపాళెంలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ నియోజక వర్గం 12వ డివిజన్, చింతా రెడ్డిపాళెం నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధిద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూప్రతి ఒక్క పౌరుడు సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని మానేయాలి. ప్లాస్టిక్ వినియోగంకు బదులుగా గుడ్డ సంచులు మన వంటగదులలో వాడే ఆహార పాత్రలు మట్టి, స్టీల్ లేక రాగి పద్దార్థాలతో తయారు అయినటు వంటివి వాడాలి.ఇలాంటి జాగ్రత్తలతో మన భవిష్యత్తుతో పాటు భావితరాల భవిష్యత్తును కూడా కాపాడాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-కావలి: కావలి నియోజక వర్గ శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశములతో కావలి పురపాలక సంఘ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమము నందు ప్లాస్టిక్ భూతం వేషదారణతో ర్యాలీ నిర్వహించడమైనది. సదరు ర్యాలీ నందు విద్యార్థిని విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బీదను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలు గుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌ని రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వ కలిసి అభినం దనలు తెలియజేశారు. శనివారం నెల్లూరులోని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ కార్యాలయంలో రాపూరు స్థానికులు తెలుగు దేశం రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ నాయకులు పచ్చిగల రత్నయ్య, ఎంవీఆర్ ప్రొవిజన్స్ అండ్ ఫాన్సీ అధినేత మెంటా వెంకటరత్నం (బాబు), వంశి రెడ్డి, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో పుష్పగుచ్చాలు అందజెసి అభినందనలు తెలియజేసారు.

ఎన్‌సిసి కేడేట్లచే స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి "స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమాన్ని 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సి సి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు నెల్లూరు నగరం బివి నగర్ కే.ఎన్. ఆర్. నగర పాలక ఉన్నత పాఠశాల సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ ఆధ్వర్యంలో పాఠశాల నుంచి మినీ బైపాస్ రోడ్డు నందు "ప్లాస్టిక్ వాడకాలను మానేద్దాం పర్యావారణాన్ని కాపాడుకుందాం, ప్లాస్టిక్ కవర్లు వద్దు కాటన్ సంచులు ముద్దు" తదితర నినాదాలను చేస్తూ ఎన్సిసి క్యాడెట్లు ర్యాలీ నిర్వహించి, భక్త వత్సల నగర్ కూడలి నందు మానవహారం ఏర్పాటు చేసి గుండాల నరేంద్ర బాబు మాట్లాడుతూప్లాస్టిక్ విరివిగా వాడకం వల్ల సంభవించే క్యాన్సర్ తదితర వ్యాధులను, పర్యావరణానికి జరుగు తున్న తీవ్ర నష్టాలను గురించి ప్రజలను చైతన్య పరచేందుకు ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, నెల్లూరు గ్రామీణ మండలం విద్యాధికారి మురళీధర్, కేఎన్ఆర్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.విజయ ప్రకాష్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో 8,757 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

సివిల్ సప్లైస్ డీఎం అర్జున్ రావు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 8757 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అర్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 1714 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలనీ అర్జునరావు పిలుపునిచ్చారు. ఇప్పటివరకు 20.35 కోట్ల రూపాయలకు గానూ 18 కోట్లు వరకు రైతులకు ఇప్పటికే చెల్లించినట్లు డిఎమ్ తెలిపారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్‌తో అనర్థాలు ఏడిసి వీరకుమార్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని ఏడిసి వీర కుమార్ రెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కీర్తి పవిత్ర అన్నారు. కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నెల్లూరులో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ వీర కుమార్ రెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కీర్తి పవిత్ర పాల్గొని మాట్లాడారు. తొలుత కెమిస్ట్ అండ్ రిక్వెస్ట్ అసోసియేషన్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీర కుమార్ రెడ్డి, కీర్తి పవిత్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని పిలుపునిచ్చారు. తమ పరిధిలో సాధ్యమైనంత మేర ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు ప్రజలకు ఔషధ వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పేరూరి ప్రదీప్, అశోక్ వెంకటేశ్వర్లు, నరేంద్ర, కేపీ ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సురేంద్రబాబు కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: పడారుపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు అందిస్తూ మృతి చెందిన డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వర్గీయ గండికోట సురేంద్రబాబు కుటుంబ సభ్యుల కు వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, కొద్దిమంది దాతల సహకారంతో, ఆశావాలంటీర్ల సహకారంతో కలెక్ట్ చేసిన అమౌంట్ 1,30,000 రూపాయలను చేజర్ల సుధాకర్ రావు ఏపీ హంస జిల్లా అధ్యక్షులు, గౌరవ సలహాదారులు అరవ పరిమళ అందజేయడం జరిగింది. కరోనా కోవిడ్ టైంలో స్వర్గీయ సురేంద్రబాబు ఎంతో గొప్పగా సేవలు అందించడం జరిగిందని, చావు బతుకుల్లో ఉన్న అనేకమంది వ్యాధిగ్రస్తులకు మంచిగా సేవ చేయడం, ప్రాణాలను రక్షించడం జరిగిందని, ఆ కుటుంబంలో ఒకే ఒక మగ సంతానం సురేంద్రబాబు మృతి చెందడంతో వృద్ధాప్య లో ఉన్న వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, మ్యారేజ్ అయి సంవత్సరంలోనే మగ బిడ్డకు జన్మనిచ్చిన సురేంద్ర సతీమణికి ప్రభుత్వంచిరు ఉద్యోగం కల్పించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. సురేంద్ర బాబు కుటుంబ సభ్యులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది, దాతలు ఆశావాలంటీర్లు ప్రతి ఒక్కరికి, ఈ సహాయ కార్యక్రమంలో కృషి చేసిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరేంద్ర నాథ్ రెడ్డికి, అర్బన్ హెల్త్ సెంటర్స్ నాయకులు సాయి కార్తీక్, తిరుపతయ్య, వేణు, ఆల్ఫ్రెడ్, వెంకటయ్య, శ్రీనివాసులు లకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్‌లో ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాపూరు: ప్రతినెలా మూడవ శని వారం కార్యక్రమం రాపూరు మండలంలోని 18 సచివాలయాల పరిధిలో సచివాలయ కార్యదర్శులు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఎంపిడిఓ పర్యవేక్షణ నిర్వహిం చడం జరిగింది. అందులో బాగంగా రాపూరు పట్టణంలోని వ్యాపార కూడలిలో ఎంపిడిఓ భవాని ప్రత్యక్ష పర్యవేక్షణలో దుకాణం యజమానులతో ప్రజలతో భవాని మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్‌పై అవగాహన కలిగివుండాలని. ప్లాస్టిక్ వాడకాలపై ప్రజలు పూర్తి స్థాయిలో అవగాహన అవసరమని, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. రాపూరు పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ దశరధ రామిరెడ్డి, ఏపి ఎం రాధా రెడ్డి, ఇరిగేషన్ ఎఇ సర్దార్, మండల సీనియర్ అసిస్టెంట్ చంద్రా, మండల కార్యాలయ సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.